GOWTHAMI COACHING INSTITUTE – HINDUPUR, Ananthapur District, A.P.
News Paper Advertisement in Daily News Paper "EENADU"
English and Telugu languages at Ananthapur District Edition.
Page No. 5, Dated: 11.07.2019

-2-

హిందూపురం

నేడు అవగాహన సదస్సు

గుడిబండ: మండలంలోని మోదుబాగల్‌లో గురువారం ఉదయం బీదుసేద్యంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఏపీఎంబీ ఎంఏఓ రాంప్రసాద్ తెలిపారు. కొత్తగా బీదుసేద్యం కావాలిని రైతులకు దరఖాస్తుల నమోదు, రాయితీ, పెట్టుబడి వినియోగంపై వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమశాఖ అధికారులు హాజరై అవగాహన కల్పిస్తారన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

లేపాక్షి, న్యూస్‌టుడే: గ్రామస్థాయి నుంచి బీజేపీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి గంగాధర్ తెలిపారు. బుధవారం ఆయన లేపాక్షి మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని మోదీ అమలుచేస్తున్న పథకాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలోనూ పార్టీ బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో కన్నా ఎక్కువగా సభ్యత్వ నమోదు చేయాలని శ్రేణులకు సూచించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోవిందరెడ్డి, యువమోర్చా మండల అధ్యక్షుడు నాగేంద్రబాబు, సభ్యత్వ ఇన్‌చార్జి బుద్రి, నాయకులు గంగప్ప, సిద్దేశ్వర, బాబుప్రసాద్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ వైస్ చైర్మన్ వైకాపాలో చేరిక

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: తెదేపా మైనార్టీ నాయకుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రోషన్‌ఆలీ పార్టీని వీడారు. మంగళవారం వైకాపాలో చేరారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా వ్యవహరిస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసి పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యీ రెహమాన్ తదితరులు ఆయన్ను, తీసుకెళ్లి మంత్రికి పరిచయం చేశారు. పార్టీలో చేయుతున్నట్లు ప్రకటించి కండువా కప్పారు.

ఏపీఎంను సన్మానిస్తున్న సీసీలు

ఏపీఎం బదిలీ

చిలమత్తూరు, న్యూస్‌టుడే: ఏపీఎం నారాయణ సేవలు ప్రశంసనీయమని ఏపీయా కో-ఆర్డినేటర్ సి.వి. ప్రసాద్ పేర్కొన్నారు. ఏపీఎం బదిలీపై గోరంట్ల మండలానికి వెళుతున్న సందర్భంగా స్థానిక స్త్రీశక్తి భవనంలో గురువారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘాలకు అధికంగా రుణాలు ఇచ్చి మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేశారన్నారు. రొద్దం మండలంలో పనిచేస్తున్న ఏపీఎం భారతి లిలమత్తూరు ఏపీఎంగా రానున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం చైతన్య మండల సమాఖ్య వీరాపురం క్లస్టర్ నుంచి నాగరత్నం బదిలీపై హిందూపురానికి వెళుతున్నట్లు తెలిపారు. దాగలేరు క్లస్టర్ రామాంజీ గోరంట్లకు వెళుతున్నారన్నారు. సోమందేపల్లి నుంచి వీరాపురం క్లస్టర్‌కు సోమశేఖర్‌రెడ్డి, హిందూపురం నుంచి చాగలేరు క్లస్టర్‌కు కృష్ణారెడ్డి రానున్నట్లు వెల్లడించారు. పూలహారాలు, శాలువాలతో సన్మానించారు.

పదోన్నతి ఉపాధ్యాయులకు సన్మానం

మడకశిర, న్యూస్‌టుడే: మడకశిర మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తూ పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులకు యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. క్యాంపురం నుంచి శంకరగట్టు పాఠశాలకు పదోన్నతిపై వెళ్లిన నరసింహప్ప, పట్టణంలోని 8వ వార్డు పాఠశాల నుంచి కె.గుండుమల పాఠశాలకు వెళ్లిన ఓబన్న, ఆదిరెడ్డిపళ్యం నుంచి గుర్లపుకొండ పాఠశాలకు వెళ్లిన సత్యనారాయణ, ఆడ్రపల్లి పాఠశాల నుంచి పిల్లిగుంపు పాఠశాలకు పదోన్నతిపై వెళ్లిన బాబయ్యలకు సన్మానం చేశారు. యూటీఎఫ్ తాలూకా అధ్యక్షుడు ఊరన్న, నాయకులు పదోన్నతి ఉపాధ్యాయులకు శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి జోగప్ప, జిల్లా కార్యదర్శి మాలింగప్ప, ఉపాధ్యక్షులు ఈశ్వర్, నాయకులు ప్రభాకర్, రామకృష్ణ, ఈరన్న, వెంకటరమణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు సీఎం దృష్టికి

ఆర్టీసీ బస్టాండు(హిందూపురం అర్బన్),న్యూస్‌టుడే: ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళతున్నట్లు ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర సంఘం నాయకులు రామిరెడ్డి అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండులో బుధవారం విశ్రాంత ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. రీజియన్ నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, అమీర్‌బాష తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వ పింఛన్ పొందేందుకు ఇప్పటికే విశ్రాంత ఉద్యోగులు అర్హత సాధించారన్నారు. విశ్రాంత ఉద్యోగుల ఇంటి పట్టాలు ఇతర విషయాలపై త్వరలో ముఖ్యమంత్రిని కలిసి వివరిస్తామన్నారు.



మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర నాయకులు

నూతన కార్యవర్గం ఏర్పాటు.. స్థానిక ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. సంఘం డిపో ప్రధాన సలహాదారుడిగా పి.రామన్న, అధ్యక్షుడు కె.దేవరాజ్, కార్యదర్శి కె.మహలింగప్ప, కోశాధికారి టి.జి.రెడ్డి, 25 మంది కార్యవర్గసభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు సమావేశంలో వివరించారు.

నేటి నుంచి వాలంటీర్లకు ముఖాముఖి

చిలమత్తూరు, న్యూస్‌టుడే: గ్రామ వాలంటీర్ల నియామకానికి నేటి నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో రమణమూర్తి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాలయంలో 11న దిగువపల్లిచండూ, పలగలపల్లి, టేకులోడుకు చెందిన 90 మంది అభ్యర్థులకు, 12న కొడికొండ, టేకులోడు, వీరాపురం 72, 13న కొడికొండ, తెట్టేపల్లి, సోమముల 72, 14న చాగలేరు, మొరసనపల్లి, తెట్టేపల్లి 72 మంది, 15న చాగలేరు, దేమకేతేపల్లి 72, 16న దేమకేతేపల్లి, కోదూరు 72, 17న కోదూరు 72, 18న చిలమత్తూరు, కోదూరు 72, 19, 20, 21, 22న చిలమత్తూరు 239మంది అభ్యర్థులకు ముఖాముఖి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు తమ రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, మార్కుల జాబితా, కుల ధ్రువీకరణపత్రం, 2 కలర్ ఫొటోలతో హాజరుకావాలని సూచించారు.

హిందూపురంలో...

హిందూపురం పట్టణం పట్టణంలో ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల వద్దకు తీసుకెళ్లడానికి వాలంటీర్లను నియమిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ తెలిపారు. వాలంటీర్ల ఎంపిక కోసం గురువారం నుంచి 25వరకు విడతల వారీగా మున్సిపల్ కార్యాలయంలో ముఖాముఖి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికే పల్లెపిలుపు

కొండూరు(లేపాక్షి), న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకని వాటిని పరిష్కరించేందుకే పల్లెపిలుపు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కొండూరులో అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా తాగునీటి సమస్యను ప్రజలు అధికారుల దృష్టికి తెచ్చారు. గ్రామంలో కొనసాగుతున్న కార్యక్రమాలను అధికారులు వివరించారు. వైకాపా నాయకుడు కొండూరు మల్లికార్జున మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. కార్యక్రమంలో [illegible] కార్యాలయ పర్యవేక్షకులు నాగరాజు, ఎంపీడీవో నాగరాజునాయక్, ఎంపీపీ ఆర్.నారాయణ, రాధిక, కోళ్ల, ఈఓఆర్డీ శకుంతల, వివిధ శాఖలఅ ధికారులు పాల్గొన్నారు.

కొండూరులో మాట్లాడుతున్న వైకాపా నాయకులు

తీరని దాహార్తి.. ఆదివి ఆందోళనలు

మడకశిర, న్యూస్‌టుడే: [illegible] రోజురోజుకు తీవ్రమవుతోంది. ప్రజలు, మహిళలు నిరసన తెలియజేస్తున్నారు. పట్టణంలోని సదాశివపురం గ్రామానికి చెందిన కాలనీవాసులు తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని బుధవారం నగర పంచాయతీ కార్యాలయం ఎదుట బైఠాయించారు. నెల రోజులుగా తాగునీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని వాపోయారు. ఒకరోజు ట్యాంకర్ వస్తే మరో వారం వరకు కాలనీకి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ట్యాంకర్ ద్వారా సరఫరా చేస్తున్న తాగునీరు కూడా సరిపోవడం లేదన్నారు. సమస్య పరిష్కరించేంత వరకు వెళ్లమని పీఓంచుకు కూర్చున్నారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్, ఏఈలు వారికి నచ్చజెప్పి ట్యాంకర్ ద్వారా తాగునీరు సక్రమంగా సరఫరా చేస్తామని తెలియజేయడంతో వెనుదిరిగివెళ్లారు.

తాగునీరు దొరుకుతోందా?

వివరాలు తెలుసుకుంటున్న కేంద్ర బృందం ప్రతినిధులు

సంతేబిదనూరు(హిందూపురం(గ్రామీణం),న్యూస్‌టుడే: ప్రవేంచభ్యాంకు నిధులు రూ.2 కోట్లతో హిందూపురం గ్రామీణ మండలంలోని సంతేబిదనూరు చెరువుకు సంబంధించి నిర్వహిస్తున్న పనులను జలశక్తి అభియాన్ కేంద్ర బృందం బుధవారం పరిశీలించింది. పనులు ఏ మేరకు జరిగాయి, నిధుల వ్యయం, పనుల నాణ్యత తదితర వివరాలను సంబంధిత అధికారులను అడిగారు. అనంతరం రైతులతో మాట్లాడారు. గ్రామాల్లో సాగు, తాగునీరు సమృద్ధిగా లభ్యమవుతోందా లేదా అని తెలుసుకున్నారు. నీళ్లు లేవని రైతులు సమాధానమివ్వడంతో బృందంలోని ప్రతినిధులు యామిని సరస్వతి, రాజగోపాల్, ఉదయ్‌భాస్కర్, ప్రభాకర్, చంద్రశేఖర్, సతీష్ మాట్లాడుతూ మొక్కలను నాటి పెంచాలని, ఉన్న నీటివనరులను సంరక్షించుకోవాలని సూచించారు. వర్షాలు బాగా రావాలంటే చెట్లు సమృద్ధిగా ఉంటేనే అనుకూలం అవుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ బృందంలో 15మంది వివిధ కేంద్ర ప్రభుత్వశాఖల ఉన్నతాధికారులు ఉన్నారు. వారివెంట చిన్ననీటిపారుదల జిల్లా అధికారులు, హిందూపురం అధికారులు ఉన్నారు.

ప్రపంచ జనాభా దినోత్సవం
• చిన్న కుటుంబం చింతలేని కుటుంబం
• పెరుగుతున్న జనాభా దేశానికి భారం... ప్రగతికి అవరోధం
Dr. B.క్రాంతి, MBBS, DCH
(Niloufer Hospital)
PALS NALS, Civil Asst. Surgeon
Govt Dist. Hospital, హిందూపురం
ప్రణయ్ చిన్న పిల్లల ఆసుపత్రి,
RPGTరోడ్డు, హిందూపురం. 08556-228546

2019-2020 EAMCET (Engineering)
Free Coaching for Minority Students
మినిస్ట్రీ ఆఫ్ మైనారిటీ అఫైర్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆర్థిక సహాయంతో గౌతమి ఫౌండేషన్ వారి గౌతమి కోచింగ్ ఇనిస్టిట్యూట్, సువర్ణ భారతి జూనియర్ కళాశాల ప్రక్కన, నేతాజి నగర్, రైల్వే రోడ్, హిందూపూర్- 515201, అనంతపురం జిల్లా నందు మైనారిటీ విద్యార్థినీ, విద్యార్థులకు EAMCET (Engineering) ఎంట్రన్స్ పరీక్షకు ఉచిత శిక్షణ ఇవ్వబడును. మొత్తం సీట్ల సంఖ్య 50 మాత్రమే. విద్యార్థినీ, విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.6 లక్షలకు మించరాదు. శిక్షణాతరగతులు తేది. 16.08.2019 నుండి EAMCET - 2020 పరీక్ష వరకు 6 నెలల కాలము రోజుకు 4 గం॥ చొప్పున జరుగును. శిక్షణా కాలంలో విద్యార్థినీ విద్యార్థులకు నెలకు రూ.2500/-లు చొప్పున స్టైపెండ్ ఇవ్వబడుతుంది. ఆసక్తి కలిగిన వారు తేది 20.07.2019 లోపు "www.gowthamifoundation.org/applications/" నందు గల అప్లికేషన్‌ను పూర్తిచేసి gowthamifoundation@gmail.com లేదా గౌతమి కోచింగ్ ఇనిస్టిట్యూట్, సువర్ణ భారతి జూనియర్ కళాశాల ప్రక్కన, నేతాజి నగర్, రైల్వే రోడ్, హిందూపూర్ - 515201, అనంతపురం జిల్లా, ఆం.ప్ర ఫోన్. 9441887433, 9949572980 నందు అందజేయగలరు.

Free coaching for EAMCET (Engineering) during 2019-2020 sponsored by Ministry of Minority Affairs, Govt.Of India under Free Coaching and Allied Scheme for Minority Students belonging to Muslims, Christians, Sikhs, Buddhists, Jains & Parsis
Gowthami Coaching Institute, Beside Suvarna Bharathi Jr College, Netaji Nagar, Railway Road, Hindupur- 515201, Ananthapur District, which is under Gowthami Foundation is offering free EAMCET (Engineering) Coaching to Minority Students Whose annual Family income Ceiling of Rs. 6 Lakhs, Total seats available 50 only. The coaching classes will commence from 16.08.2019 till EAMCET-2020 examination with duration of 6 months (daily 4 Hours). During the coaching period (non Residential) the students will be paid Rs. 2500/- per month as stipend.
Interested eligible candidates may apply by post or email gowthamifoundation@gmail.com with complete documents including income certificate, Educational Qualification Certificates Aadhaar Card etc.., Application format is available at "www.gowthamifoundation.org/applications/". Applications may send on or before 20.07.2019 to Gowthami Coaching Institute, Beside Suvarna Bharathi Jr College, Netaji Nagar, Railway Road, Hindupur- 515201, Ananthapur District, A.P.,
Ph: 9441887433, 9949572980.